# సర్పంచులు గ్రామ కార్యదర్శులు సమన్వయంతో పనిచేయాలి: మంత్రి సీతక్క

**తొలి సమయం మహబూబాబాద్, 08 జూలై 2026**

గ్రామాల అభివృద్ధే రాష్ట్ర, దేశ అభివృద్ధికి పునాది అని, గ్రామ పంచాయతీలను సమగ్రంగా అభివృద్ధి చేయడంలో సర్పంచులు, గ్రామ కార్యదర్శులు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా, స్త్రీశిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క పిలుపునిచ్చారు. మహబూబాబాద్‌లోని ఆర్‌సీ కన్వెన్షన్ హాలులో బుధవారం జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధ్యక్షతన గ్రామ పంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక ()పై సర్పంచులు, గ్రామ కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి సీతక్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రు నాయక్, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు, ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్, పంచాయతీరాజ్ కమిషనర్ దివ్య దేవరాజన్ తదితరులు పాల్గొన్నారు. జిల్లాలోని 482 మంది సర్పంచులు, 405 మంది గ్రామ కార్యదర్శులకు గ్రామాల సమగ్ర అభివృద్ధి, పంచాయతీరాజ్ చట్టం, కేంద్రరాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలు, అభివృద్ధి ప్రణాళికల రూపకల్పనపై అవగాహన కల్పించారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కోసం ఐదు శాఖల సమన్వయంతో ప్రత్యేక కార్యాచరణ చేపట్టామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా జూలై 8, 9, 10 తేదీల్లో మండల, డివిజన్ స్థాయిలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. గ్రామస్థాయిలో తాగునీరు, పారిశుద్ధ్యం, సీసీ రోడ్లు, విద్యుత్, ఉపాధి హామీ పనులు, పాఠశాలలు, అంతర్గత రహదారులు వంటి అన్ని అభివృద్ధి కార్యక్రమాలను ప్రణాళికాబద్ధంగా అమలు చేయాలని సూచించారు. 15వ ఆర్థిక సంఘం నిధులు గ్రామపంచాయతీల ఖాతాల్లో జమ అయ్యాయని, వాటిని పారదర్శకంగా




వినియోగించాలని తెలిపారు. వీధి కుక్కల సమస్య పరిష్కారం, వివో భవనాలు, అంగన్‌వాడీ భవనాలు, ఊట కుంటలు, పంట కుంటలు, ఇంటి ఇంకుడు గుంతలు వంటి అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. గ్రామస్థాయిలో మహిళా భవనాల నిర్మాణానికి కూడా ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రాజకీయాలకు అతీతంగా గ్రామాల అభివృద్ధి కోసం పనిచేయాలని, ఆదర్శ గ్రామాల ఎంపికలో పది అభివృద్ధి సూచికలను పరిగణనలోకి తీసుకుంటారని, ఎంపికైన గ్రామాలకు అదనపు నిధులు లభిస్తాయని మంత్రి తెలిపారు. నిధుల వినియోగంలో పారదర్శకత పాటించాలని, ప్రజాసేవే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగాలని సూచించారు. పంచాయతీరాజ్ కమిషనర్ దివ్య దేవరాజన్ మాట్లాడుతూ మంత్రి సీతక్క ఆధ్వర్యంలో గత మూడు నెలల్లోనే రాష్ట్రంలో ఉపాధి హామీ కింద ఏడు కోట్ల పని దినాలు కల్పించినట్లు తెలిపారు. జలసిరి కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి ఇంకుడు గుంత, ప్రతి పొలానికి పంట కుంట, ప్రతి గ్రామానికి ఊట కుంట నిర్మాణాన్ని లక్ష్యంగా పెట్టుకొని పనులు చేపట్టాలని సూచించారు. గ్రామ కార్యదర్శులు, సర్పంచులు సమన్వయంతో పనిచేస్తే గ్రామాల అభివృద్ధి మరింత వేగవంతమవుతుందన్నారు. జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ కొత్తగా ఎన్నికైన సర్పంచులకు సమగ్ర శిక్షణ ఎంతో అవసరమని అన్నారు. ఆరోగ్యం, విద్య, పారిశుద్ధ్యం, పోషకాహారం, వీధి దీపాలు, సీసీ రోడ్లు, పర్యావరణ పరిరక్షణ, మహిళా సంక్షేమం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. గ్రామాల అవసరాలను గుర్తించి, కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల నిధులను సమర్థవంతంగా వినియోగిస్తూ గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ డిప్యూటీ కమిషనర్ జాన్ వెస్లీ, ఇన్‌చార్జ్ అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పురుషోత్తం, డీఆర్‌డీఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన్ రాజు, జిల్లా పంచాయతీ అధికారి హరి ప్రసాద్, వివిధ శాఖల అధికారులు, సర్పంచులు, గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

## పొగుళ్లపల్లి సొసైటీకి రూ.2 కోట్ల భారం..

## బ్యాంకు బకాయి క్లియర్ చేసిన యాజమాన్యం

### 15 మంది సభ్యుల వద్దే భారీ బకాయిలు.. వన్‌టైమ్ సెటిల్‌మెంట్ (ఓటీఎస్)పై సొసైటీ దృష్టి






**తొలి సమయం కొత్తగూడ: 08 జూలై 2026**

మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలంలోని పొగుళ్లపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (సొసైటీ) ఆర్థిక సంక్షోభం నుంచి బయటపడేందుకు కీలక నిర్ణయం తీసుకుంది. 1994లో మంజూరైన ఎల్‌టీఏ () రుణాలకు సంబంధించిన అసలు, వడ్డీ బకాయిల కారణంగా సొసైటీపై దాదాపు రూ.2 కోట్ల ఆర్థిక భారం పడింది. ఈ నేపథ్యంలో బ్యాంకుకు చెల్లించాల్సిన బకాయిలను సొసైటీ యాజమాన్యం పూర్తిగా చెల్లించి ఖాతాను క్లియర్ చేసింది. సొసైటీలో మొత్తం 4,400 మంది సభ్యులు ఉన్నప్పటికీ, కేవలం 15 మంది సభ్యుల వద్దే రూ.2 కోట్ల మేర అసలు, వడ్డీ బకాయిలు నిలిచిపోయినట్లు సమాచారం. దీంతో ఆ బకాయిలను వసూలు చేసేందుకు సొసైటీ యాజమాన్యం వన్‌టైమ్ సెటిల్‌మెంట్ (ఓటీఎస్) విధానాన్ని అమలు చేసే అవకాశాలను పరిశీలిస్తోంది. బ్యాంకు బకాయిలను పూర్తిగా తీర్చిన అనంతరం, ఇప్పుడు ఆ 15 మంది సభ్యుల నుంచి బకాయిలను ఎలా రాబడతారనే అంశం మండలంలో చర్చనీయాంశంగా మారింది. బకాయిల వసూళ్లు విజయవంతమైతే సొసైటీ ఆర్థికంగా మరింత బలోపేతం కావడంతో పాటు లాభాల బాట పట్టే అవకాశం ఉందని సభ్యులు అభిప్రాయపడుతున్నారు. అయితే బకాయిల వసూళ్ల ప్రక్రియ ఎలా ముందుకు సాగుతుందనే విషయంపై ఆసక్తి నెలకొంది.

## ఆగస్టు 5లోగా సీఎంఆర్, యాక్షన్ ప్యాడీ బకాయిలు చెల్లించాలి: అదనపు ఎస్పీ ప్రభాకర్ రావు



**తొలి సమయం మహబూబాబాద్ 08 జూలై 2026**

యాక్షన్ ప్యాడీ (రబీ 2022–23) మరియు సీఎంఆర్‌కు సంబంధించిన బకాయిలు ఉన్న రైస్ మిల్లర్లు ఆగస్టు 5వ తేదీలోగా ప్రభుత్వ ఖజానాకు బకాయిలను తప్పనిసరిగా జమ చేయాలని సివిల్ సప్లయ్స్ టాస్క్ ఫోర్స్ అదనపు ఎస్పీ ప్రభాకర్ రావు స్పష్టం చేశారు. బుధవారం మహబూబాబాద్ కలెక్టరేట్‌లోని ప్రధాన సమావేశ మందిరంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ కె. అనిల్ కుమార్ అధ్యక్షతన యాక్షన్ ప్యాడీ (రబీ 2022–23), సీఎంఆర్ బకాయిలు మరియు డిఫాల్ట్ రైస్ మిల్లర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ ప్రభాకర్ రావు మాట్లాడుతూ, ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా బకాయిలను చెల్లించాలని రైస్ మిల్లర్లకు సూచించారు. గడువు ముగిసిన తర్వాత కూడా బకాయిలు చెల్లించని డిఫాల్ట్ మిల్లర్లపై రెవెన్యూ రికవరీ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అవసరమైతే వారి ఆస్తులను స్వాధీనం చేసుకునే చర్యలు కూడా చేపడతామని స్పష్టం చేశారు. బకాయిల చెల్లింపులో ఎలాంటి నిర్లక్ష్యం ప్రదర్శించకుండా, ప్రభుత్వ నిబంధనలను పాటించి గడువులోగా చెల్లింపులు పూర్తి చేయాలని అధికారులు రైస్ మిల్లర్లకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి జే. రమేష్, జిల్లా సివిల్ సప్లైస్ కార్పొరేషన్ మేనేజర్ వి. నరసింహరావు, సివిల్ సప్లయ్స్ టాస్క్ ఫోర్స్ అధికారులు లక్ష్మిరెడ్డి, సీఐ వసంత్ కుమార్, ఇతర టాస్క్ ఫోర్స్ సిబ్బంది, మహబూబాబాద్ జిల్లా రైస్ మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఓలం కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి నాళ్ల వెంకటేశ్వర్లు, కోశాధికారి చిల్లంచెర్ల సతీష్ కుమార్, కార్యవర్గ సభ్యులు, రైస్ మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు

## లంబాడీల ఆచార సంప్రదాయాలతో ఘనంగా సీత్లా పండుగ వేడుకలు



**తొలి సమయం కొత్తగూడ, 08 జూలై 2026**

కొత్తగూడ మండలంలోని వివిధ తండాల్లో లంబాడీ ఆదివాసీలు సంప్రదాయబద్ధంగా సీత్లా పండుగను ఘనంగా నిర్వహించారు. ప్రకృతి అనుగ్రహంతో సమృద్ధిగా వర్షాలు కురవాలని, పంటలు సమృద్ధిగా పండాలని, పశుసంపద అభివృద్ధి చెందాలని కోరుకుంటూ ప్రతి ఏడాది పెద్ద పూసల కార్తె సందర్భంగా ఈ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. ఈ సందర్భంగా మహిళలు, పురుషులు సంప్రదాయ లంబాడీ వస్త్రధారణలో ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామదేవతలను ప్రార్థించారు. పశువులకు పూజలు చేసి, కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక నైవేద్యాలు సమర్పించారు. తండాల ప్రజలు ఒకచోట చేరి తమ ఆచారాలు, సంప్రదాయాలను పాటిస్తూ ఆనందోత్సాహాల మధ్య పండుగను జరుపుకున్నారు. ప్రకృతి, వ్యవసాయం, పశుసంపద సంక్షేమానికి ప్రతీకగా భావించే సీత్లా పండుగ లంబాడీల సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పడుతుందని పెద్దలు తెలిపారు. ఈ వేడుకల్లో చిన్నారులు, యువత, మహిళలు, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులు దృష్టి పెట్టాలి

## జిల్లా వ్యవసాయ అధికారి విజయ్ చర్రా





**తొలి సమయం కొత్తగూడ, 08 జూలై 2026**

కొత్తగూడ మండలాన్ని జిల్లా వ్యవసాయ అధికారి (డీఏఓ) విజయ్ చర్రా సందర్శించారు. ఈ సందర్భంగా కొత్తగూడ రైతు వేదికలో రైతులతో అవగాహన సమావేశం నిర్వహించారు. సమావేశంలో డీఏఓ విజయ్ చర్రా మాట్లాడుతూ, వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని సూచించారు. ముఖ్యంగా అపరాలు, చిరుధాన్యాలు వంటి పంటలను సాగు చేయడం ద్వారా మెరుగైన ఆదాయం పొందవచ్చని తెలిపారు. అలాగే రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి, సమతుల్య ఎరువుల వినియోగానికి ప్రాధాన్యం ఇవ్వాలని రైతులకు సూచించారు. పంటల అన్ని దశల్లో నానో యూరియా, నానో డీఏపీ వంటి ఆధునిక ఎరువులను వినియోగించడం వల్ల ఖర్చులు తగ్గడంతో పాటు దిగుబడులు మెరుగుపడతాయని వివరించారు. అలాగే ఫర్టిలైజర్ బుకింగ్ యాప్‌వినియోగంపై రైతులకు అవగాహన కల్పించారు. ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగుకు అందిస్తున్న ప్రోత్సాహకాలు, సబ్సిడీల గురించి రైతులకు వివరించారు. అనంతరం ఆయిల్ పామ్ సాగు చేస్తున్న రైతు సావల రాజు పొలాన్ని సందర్శించి పంట పరిస్థితిని పరిశీలించారు. రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడి పంట నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అనంతరం పొగుళ్లపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ()ను సందర్శించి ఎరువుల నిల్వలు, పంపిణీ విధానాన్ని పరిశీలించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎరువులు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి జె. ఉదయ్, వ్యవసాయ విస్తరణ అధికారులు రాజు, రాజేశ్వర్, మధు, డోలింగ, గోమూతు రాము, నర్సింహ, గంగారం కిషన్ తదితర అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## లబ్ధిదారునికి రూ.20 వేల సీఎం సహాయనిధి చెక్కు పంపిణీ

**తొలి సమయం కొత్తగూడ, 08 జూలై 2026**

తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ (సీతక్క) ఆదేశాల మేరకు, కొత్తగూడ మండలం గుండంపల్లి గ్రామానికి చెందిన పబ్బతి రాకేష్‌కు రూ.20 వేల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కును కొత్తగూడ కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి, క్లస్టర్ ఇన్‌చార్జి బిట్ల శ్రీనివాస్ అందజేశారు. ఈ సందర్భంగా బిట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో అండగా నిలుస్తోందన్నారు. ప్రైవేట్ (కార్పొరేట్) ఆస్పత్రుల్లో చికిత్స పొందిన నిరుపేదలు వైద్య ఖర్చులకు సంబంధించిన బిల్లులు, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, బ్యాంకు ఖాతా వివరాలు, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో, ఆస్పత్రి వైద్య పత్రాలు, ఎస్ఎంసీఎల్ బిల్లులు తదితర అవసరమైన పత్రాలను గ్రామ సర్పంచ్ లేదా కాంగ్రెస్ పార్టీ మండల నాయకులకు అందజేయాలని సూచించారు. అర్హులైన వారి దరఖాస్తులను పరిశీలించి, ఎమ్మెల్యే, మంత్రి డాక్టర్ సీతక్క దృష్టికి తీసుకెళ్లి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక



సహాయం అందించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. వైద్య ఖర్చులతో ఇబ్బందులు పడుతున్న నిరుపేదలకు సీఎం సహాయనిధి ఒక గొప్ప వరమని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎల్. రాజు, వి. సోమయ్య, బి. నరేష్, బి. శ్రీను, ఎం. వెంకన్న, సంపత్, మాధవులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల ప్రత్యేక సర్వే కార్యక్రమం నిర్వహణ

## ప్రజలు సహకరించాలని కాంగ్రెస్ నాయకుల పిలుపు

**తొలి సమయం కొత్తగూడ, 08 జూలై 2026**

తెలంగాణ రాష్ట్ర మంత్రి డాక్టర్ దనసరి అనసూయ (సీతక్క) ఆదేశాల మేరకు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వజ్జ సారయ్య సూచనలతో కొత్తగూడ గ్రామ పంచాయతీ పరిధిలోని 9వ వార్డులో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ () కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ సిరిగిరి సురేష్ మాట్లాడుతూ, కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఓటర్ల ప్రత్యేక సర్వేను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బూత్ లెవల్ అధికారులు (లు) ఇంటింటికీ వచ్చి అందజేస్తున్న ఎన్యూమరేషన్ ఫారాలను పూర్తి వివరాలతో నింపి అందించాలని, ఖచ్చితమైన ఓటర్ల జాబితా రూప కల్పనకు ప్రతి ఓటరు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అలాగే 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న యువతీ, యువకులు తప్పనిసరిగా కొత్త ఓటు నమోదుకు దరఖాస్తు చేసుకోవాలని, ఓటర్ల జాబితాలో పేర్లు, చిరునామా లేదా ఇతర వివరాల్లో మార్పులు అవసరమైతే ఈ ప్రత్యేక అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గుగులోత్ రాజ్‌కుమార్, వానరాసి మోహన్, చందావత్ అజయ్, పస్తాం మోహన్, గుగులోత్ ఈర్య, స్థానిక ప్రజలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## చిన్నారిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన కొమ్మాలు నాయక్



**తొలి సమయం కొత్తగూడ 08 జూలై 2026**

గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పేరాల లావణ్యసురేందర్ దంపతులకు కుమారుడు జన్మించిన సందర్భంగా గూడూరు ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లి తల్లి, శిశువును పరామర్శించిన గూడూరు మేజర్ గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ నాయకులు వాంకుడోత్ కొమ్మాలు నాయక్ దంపతులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా చిన్నారికి ఆరోగ్యవంతమైన, సుఖసంతోషాలతో కూడిన భవిష్యత్తు కలగాలని ఆకాంక్షిస్తూ, తల్లి లావణ్య త్వరగా పూర్తి ఆరోగ్యంతో కోలుకోవాలని అభిలషించారు. కుటుంబ సభ్యులను అభినందించి తమ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి, జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి ఎం.డి. రసూల్, మండల కార్యదర్శి సుర గంగయ్య, టౌన్ కార్యదర్శి సూర శ్రీను, మండల కాంగ్రెస్ నాయకులు పొన్నం వెంకన్న, తంగళ్లపల్లి సునీల్, చాంద్ పాషా, పంజరబోయిన శ్రీను, రాజేష్, షాజహాన్ తదితరులు పాల్గొని దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## గాయపడిన యువకుడిని పరామర్శించిన కొమ్మాలు నాయక్



**గూడూరు: మహబూబాబాద్ జిల్లా**

గూడూరు గ్రామపంచాయతీ పరిధిలోని చంద్రుగూడెం గ్రామానికి చెందిన ఊట్ల నరేశ్ కాలుకు గాయపడటంతో, గూడూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయనను గూడూరు మేజర్ గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ నాయకులు వాంకుడోత్ కొమ్మాలు నాయక్ పరామర్శించారు. ఈ సందర్భంగా నరేశ్ ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకుని, ఆయనకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. బాధితుడు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి, జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి ఎం.డి. రసూల్, మండల కార్యదర్శి సుర గంగయ్య, టౌన్ కార్యదర్శి సూర శ్రీను, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పొన్నం వెంకన్న, తంగళ్లపల్లి సునీల్, చాంద్ పాషా, పంజరబోయిన శ్రీను, రాజేష్, షాజహాన్ తదితరులు పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో ఏ ఎస్సై మృతి..

### దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు

**తొలి సమయం నర్సంపేట 08 జూలై 2026**



వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం దస్తగిరిపల్లె గ్రామానికి చెందిన అసిస్టెంట్ సబ్‌ఇన్‌స్పెక్టర్ (ఏఎస్సై) ఎండీ అంకుస్ (59) తన స్వగృహంలో అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. ఆయన ప్రస్తుతం ములుగు పోలీసు విభాగంలో ఏఎస్సైగా విధులు నిర్వహిస్తున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టారు. ఏఎస్సై అంకుస్ మృతి ఎలా సంభవించిందనే విషయంపై విచారణ కొనసాగుతోంది. పోస్టుమార్టం నివేదిక అనంతరం పూర్తి వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉందని పోలీసులు తెలిపారు.

దిన పత్రిక
తొలి సమయం
వాస్తవమే గమ్యం! గమనం!!

# బలుపాల ప్రాథమిక పాఠశాలకు విద్యాసామాగ్రి , క్రీడా సామాగ్రి పంపిణీ

**ప్రభుత్వ బడుల భలోపేతమే లక్ష్యంగా బలుపాల ప్రాథమిక పాఠశాలను అంకిత భావంతో కొనసాగిస్తూ స్ఫూర్తిగా నిలుస్తున్న ప్రధానోపాధ్యాయులు తేలుకుంట్ల సునీత**



తొలి సమయం మహబూబాబాద్ జూలై 8:
ప్రభుత్వ బడుల భలోతమే లక్ష్యంగా బలపాల ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు తేలుకుంట్ల సునీత అంకిత భావాన్ని చాటుకుంటున్నారు , పేరెంట్స్ ను ప్రభావితం చేస్తున్నారు అదనపు చొరవ మేరకు బలపాల ప్రాథమిక పాఠశాల 80 మంది విద్యార్థిని, విద్యార్థులకు 10,000 వేల రూపాయల విలువ కలిగిన విద్యా సామాగ్రిని శ్రీ ఐలి సుధాకర్ గౌడ్ రాజేశ్వరి దంపతులు అందజేసే విధంగా ప్రేరణగా నిలిచారు అదేవిధంగా శారీరక ధారుఢ్యం కోసం బలపాల విద్యార్థిని, విద్యార్థులకు ఖమ్మం వాస్తవ్యులు డాక్టర్ షేక్ జాఫర్ 5000 రూపాయల విలువ గలిగిన ఆట వస్తువులను అందజేసారు. ఇంతకుముందు మొక్కలు పంపిణీ చేసిన రిటైర్డ్ పి జి హెచ్ ఎం పోతబోయిన ముత్తయ్య 20 బ్యాగులను ఈ కార్యక్రమంలో అందజేసారు సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం నా సహకారం ఇలాగే ఉంటుందని, మేము అందజేసిన సామాగ్రిని వృధా చేయకుండా మీరు బాగా చదివి వృద్ధిలోకి రావాలని అన్నారు. డా. జాఫర్ మాట్లాడుతూ మేము గవర్నమెంట్ స్కూల్ లోనే చదివామని చదువుతోపాటు ఆటల్లో కూడా రాణించాలని, ఇన్ని వసతులతో కూడిన ఈ ప్రభుత్వ పాఠశాలలో చదువుకోవడం మీ అదృష్టమని, ముందు ముందు కూడా తమ సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. అనంతరం దాతలను పుష్పగుచ్చం,శాలువా, మెమొంటోలో ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందం వారిని సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎమ్మార్వో దేవులపల్లి ఏకాంబరావు , ఉప సర్పంచ్ పిట్టల వెంకన్న, ఏ ఏపీసీ చైర్మన్ చెరుకుపల్లి పద్మ జడ్.పి.హెచ్.ఎస్ హెచ్ఎం తిరువేంకట చార్యులు మరియు ఉపాధ్యాయ బృందం జ్యోతి, వినోద్ కుమార్, రామారావు గార్లు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు

**ప్రజా సంక్షేమ పాలనకు వైఎస్సార్ చిరస్మరణీయుడు డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రాంచంద్రు నాయక్**



తొలి సమయం మరిపెడ జూలై 8
మహబూబాబాద్ జిల్లా మరిపెడ పట్టణంలోని ఆర్ అండ్ బీ విశ్రాంతి గృహంలో మాజీ ముఖ్యమంత్రి, దివంగత ప్రజానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ పాల్గొన్నారు. అనంతరం వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి ఆయన సేవలను స్మరించుకుంటూ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికిమరిపెడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెండ్లి రఘువీరా రెడ్డి, మరిపెడ మున్సిపల్ చైర్పర్సన్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ మాట్లాడుతూ డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానేత అని కొనియాడారు. ప్రజల కష్టాలను ప్రత్యక్షంగా తెలుసుకుని వాటి పరిష్కారానికే తన పాలనను అంకితం చేసిన అరుదైన నాయకుడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐలమల్లు, మున్సిపల్ వైస్ చైర్పర్సన్ కాలం సునీత రవీందర్ రెడ్డి, కౌన్సిలర్లు మెరుగు రాము, జాటోతు సురేష్, పానుగోతు రాములు, నీలా లచ్చిరామ్, కాంతమ్మ కరణ్ సింగ్, తిరుపతి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అర్జున్, జిల్లా మైనార్టీ నాయకుడు అప్సర్, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు తాజోద్దీన్, గంధసిరి భిక్షపతి, వెంకట సాయి, భాషిపంగు రవికాంత్, గుండగాని వెంకన్న, విజయ్, యాకుబ్ పాషా, సలీం, బయ్య లింగన్న, అనంతగిరి శ్రీను, గిరిపురం లింగయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మిల్లర్స్‌కు సీరియస్ హెచ్చరిక...

**- ఆగస్టు 5వ తేదీలోగా మిల్లరు బకాయిలు చెల్లించాలిలేకుంటే ఆస్తులు జప్తు చేస్తాం అంటూ కొరడా జులిపించిన టాస్క్ ఫోర్స్..**

**సివిల్ సప్లై టాస్క్ ఫోర్స్ అదనపు ఎస్పీ ప్రభాకర్ రావు**



తొలి సమయంమహబూబాబాద్, జూలై.08
యాక్షన్ ప్యాడీ, సీఎంఆర్ బకాయి ఉన్న రైస్ మిల్లర్లు ఆగస్టు 5వ తేదీలోగా బకాయిలను ప్రభుత్వ ఖజానాకు జమచేయాలని సివిల్ సప్లయి టాస్క్ ఫోర్సు అదనపు ఎస్పీ ప్రభాకర్ రావు ఆదేశించారు. బుధవారం మహబూబాబాద్ కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో రెవెన్యు అదనపు కలెక్టర్ కె.అనిల్ కుమార్ నేతృత్వంలో యాక్షన్ ప్యాడీ ( 2022-23), సీఎంఆర్ బకాయిలు, డిఫాల్ట్ రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించారు. నిర్ణీత గడువులోగా బకాయిలు చెల్లించని డిఫాల్ట్ రైస్ మిలర్లపై రెవెన్యూ రికవరీ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు వారి ఆస్తులను స్వాధీనం చేసుకుంటామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాలు అధికారి జే రమేష్, జిల్లా సివిల్ సప్లైస్ కార్పొరేషన్ మేనేజర్ వి.నరసింహరావు, సివిల్ సప్లయి టాస్క్ ఫోర్సు అధికారులు లక్ష్మా రెడ్డి, సివిల్ సప్లయి టాస్క్ ఫోర్సు సిఐ వసంత్ కుమార్ , ఇతర టాస్క్ ఫోర్సు సిబ్బంది మహబూబాబాద్ జిల్లా రైస్ మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఓలం కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి నాళ్ళ వెంకటేశ్వర్లు, కోశాధికారి చిల్లంచెర్ల సతీష్ కుమార్ మరియు కార్యవర్గం, రైస్ మిల్లర్స్, తదితరులు పాల్గొన్నారు.

# డోర్నకల్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ ఐపీఎస్

**బాధ్యతాయుతంగా, పారదర్శకంగా విధులు నిర్వహించాలి. గ్రామస్థాయిలో సైబర్ అవగాహన పెంచాలి: ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్**





తొలి సమయం మహబూబాబాద్ జూలై 8
జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ డాక్టర్ శబరిష్, ఐపీఎస్ బుధవారం డోర్నకల్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ నిర్వహణ, పెండింగ్ కేసుల పురోగతి, రికార్డుల నిర్వహణ, రిసెప్షన్, స్టేషన్ పరిసరాల పరిశుభ్రత, సిబ్బంది పనితీరు, ప్రజలకు అందిస్తున్న సేవలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా స్టేషన్‌లోని పెండింగ్ కేసుల వివరాలను సమీక్షించి దర్యాప్తు వేగవంతం చేసి నాణ్యతతో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. బాధితులకు సత్వర న్యాయం అందేలా ప్రతి కేసును బాధ్యతాయుతంగా విచారించాలని సూచించారు. స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుని మర్యాదపూర్వకంగా ఆహ్వానించి, వారి సమస్యలను ఓర్పుతో విని చట్టపరమైన పరిష్కారం చూపాలని తెలిపారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా పోలీసింగ్ ఉండాలని, ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉండే సేవా దృక్పథంతో విధులు నిర్వహించాలని సూచించారు. నేరం జరిగిన తర్వాత స్పందించడం మాత్రమే కాకుండా, నేరాలను ముందుగానే నిరోధించే కు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. గ్రామాలు, తండాలు, సమస్యాత్మక ప్రాంతాల్లో నిరంతర నిఘా కొనసాగిస్తూ శాంతిభద్రతలను కాపాడాలని పేర్కొన్నారు. విలేజ్ పోలీస్ అధికారులు (లు) గ్రామస్థాయిలో ప్రజలతో సమన్వయం పెంచుకొని స్థానిక సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజల సహకారంతోనే సమర్థవంతమైన పోలీసింగ్ సాధ్యమవుతుందని పేర్కొన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం, కేసుల దర్యాప్తులో జాప్యం, ఆన్‌లైన్ అప్‌డేట్లలో ఆలస్యం, ప్రజలతో అమర్యాదకరంగా ప్రవర్తించడం వంటి అంశాలను ఏమాత్రం సహించబోమని హెచ్చరించారు. ప్రతి అధికారి, ప్రతి పోలీస్ సిబ్బంది బాధ్యతాయుతంగా, పారదర్శకంగా విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు.

# ఎన్యుమరేషన్ ఫారాలను పూర్తి వివరాలతో నింపి గడువులోగా సమర్పించాలి



**ఓటరు జాబితా ప్రత్యేక సవరణలో ప్రతి ఓటరు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి**

**తాళ్లఊకల్ గ్రామంలో అవగాహన కార్యక్రమంలోమరిపెడ తహసీల్దార్ కృష్ణవేణి**

తొలి సమయం మరిపెడ జూలై 8
ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రతి ఓటరు భాగస్వామి కావాలని, పంపిణీ చేసిన ఎన్యుమరేషన్ ఫారాలను పూర్తి వివరాలతో, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా జాగ్రత్తగా నింపి సంబంధిత బూత్ లెవల్ అధికారులకు (బీఎల్‌వోలు) గడువులోగా తప్పనిసరిగా అందజేయాలని మరిపెడ తహసీల్దార్ కృష్ణవేణి సూచించారు. బుధవారం మరిపెడ మండలంలోని తాళ్లఊకల్ గ్రామంలో ఆమె పర్యటించి, ఇంటింటికీ పంపిణీ చేసిన ఎన్యుమరేషన్ ఫారాలను ఓటర్లు ఏ విధంగా నింపుతున్నారో పరిశీలించారు. కొన్ని కుటుంబాలను స్వయంగా సందర్శించి ఫారాల నింపే విధానంపై అవగాహన కల్పించారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ తప్పెట్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో పాల్గొని ఓటర్లకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కృష్ణవేణి మాట్లాడుతూ, ఓటరు జాబితా ప్రజాస్వామ్య వ్యవస్థకు మూలస్తంభమని, ప్రతి అర్హుడైన పౌరుడి పేరు ఓటరు జాబితాలో సక్రమంగా ఉండేలా ఎన్నికల సంఘం ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ఈ ప్రక్రియలో ప్రజలు చురుకుగా పాల్గొని తమ వ్యక్తిగత వివరాలను సరిచూసుకుని, ఎన్యుమరేషన్ ఫారాలను పూర్తిగా నింపి నిర్ణీత గడువులోగా బీఎల్‌వోలకు అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తప్పెట్ల శ్రీనివాస్, ఉపసర్పంచ్ లింగయ్య, కొంపెల్లి సురేందర్‌రెడ్డి, వేణు గోపాల్‌రెడ్డి, తిరుపయ్య, ఎర్రమలయ్య, రోపయ్యతో పాటు గ్రామ ప్రజలు, ఎన్నికల సిబ్బంది, బీఎల్‌వోలు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహణ



తొలిసమయం, కొత్తగూడెం;జూలై, 08:
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అదనపు జిల్లా వైద్య ఆరోగ్య అధికారి () డాక్టర్ ప్రసాద్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి నెలవారీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జూలై నెల పనితీరును వివిధ సూచికల వారీగా సమీక్షించారు. హెచ్ఐవీ, సిఫిలిస్, హెపటైటిస్-బి, హెపటైటిస్-సి పరీక్షలు, ఏఆర్‌టితో లింకేజీలు, ఐసీటీసీ కేంద్రాల వారీగా లక్ష్యాల సాధన, లోటుపాట్లపై చర్చించారు. ఏఆర్‌టి కేంద్రాల పనితీరు, చికిత్స నుంచి తప్పిపోయిన () రోగులను తిరిగి గుర్తించి చికిత్సలోకి తీసుకురావాలని సూచించారు. అలాగే డీఎస్ఆర్‌సీ, పీటీసీ కేంద్రాల పనితీరును సమీక్షించి మరింత మెరుగుపరచాలని ఆదేశించారు. టీజీటీ, ఎంఎస్ఎం, ఇల్లందు, మణుగూరు, కొత్తగూడెం, భద్రాచలం టార్గెట్ ఇంటర్వెన్షన్ () ప్రాజెక్టుల లక్ష్యాల సాధన, ఐహెచ్‌సీ శిబిరాల్లో నిర్వహించిన పరీక్షల వివరాలను పరిశీలించి, కొత్త హెచ్ఐవీ ఇన్‌ఫెక్షన్లను గుర్తించేందుకు కృషి చేయాలని సూచించారు. ముఖ్యంగా 95-95-95 లక్ష్యాల సాధనపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. సమావేశంలో డీఏపీసీయూ బృందం, టీఐ ఎన్జీవోల ప్రాజెక్టు మేనేజర్లు, ఐసీటీసీ, డీఎస్ఆర్‌సీ, ఏఆర్‌టి, పీటీసీ కౌన్సిలర్లు, ఎల్‌డబ్ల్యూఎస్, + ప్రతినిధులు పాల్గొన్నారు.

# సర్ భాగంగా బి ఎల్ ఏ -2 లకు గణన పారలా పంపిణీ





తొలి సమయం పెబ్బేరు జూలై 8
పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలో ఈరోజు ఉదయం మన ప్రియతమ నాయకులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గారి ఆదేశాలతో , లో భాగంగాఈరోజు పెబ్బేరు మున్సిపల్ పట్టణంలోని కన్యకా పరమేశ్వరి దేవాలయం లో బిఎల్ఏ లను సమాయత్తం చేయాలని ..ఓటర్ల కు సంబంధించిన గణన ఫారాల పంపిణీ మరియు ఫారాల ను మన తో నింపించాలని మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఎండి ఇంతియాజ్ పార్టీ కార్యకర్తలకు తెలియజేశారు. బి ఎల్ ఏ -2 లా ద్వారా ఓటర్ల యొక్క పారాలను దగ్గరుండి తప్పులు లేకుండా,, ఓటర్ల జాబితా నుండి వారి పేర్లు తొలగిపోకుండా చూసుకోవాల్సిన బాధ్యత మన పైన ఉందని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలోజిల్లా పార్టీ అధ్యక్షులు గట్టు యాదవ్ జిల్లా అధికార ప్రతినిధి వాకిటీ శ్రీదర్ పెబ్బేర్ పట్టణ పార్టీ అధ్యక్షుడు వీ ధిలీ కుమార్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు వనం రాములు యాదవ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కర్రెస్వామి , కౌన్సిలర్స్ హరి శంకర్ నాయుడు, మన్యం,, ఎద్దుల సాయినాథ్, చిన్న ఎల్లారెడ్డి, శ్రీరంగాపురం సింగిల్విండో అధ్యక్షులు జగన్నాథం నాయుడు, గోవిందు,,వడ్డ రమేష్,, దారంగుల శ్రీను, సంబు రము, మధు,వేణు, మోహన్,,శ్రీనివాస్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, సురేష్, వసంత్,, భారతి,, రాములు,, శేఖరా చారి, అఖీల్, పవన్, నిఖిల్, కురుమూర్తి,, రమేష్ కరన్ తదితరులు పాల్గొన్నారు

# వైశాఖపూర్ ఉన్ని సహకార సంఘానికి నూతన కమిటీ ఏర్పాటు



తొలి సమయం పెబ్బేరు జూలై 8
శాఖాపూర్ గ్రామంలో గల ఉన్ని సహకార సంఘం లో నూతన కమిటి ఏర్పాటు కావడం జరిగింది డైరెక్టర్ లు గా 9 మెంబెర్స్ ఎన్నికోవడం జరిగింది 1 ఆగిరి శివ, 2 జాడిల తిరుపతయ్య, 3 కాంతుల చంద్రశేఖర్ ,4 కోతుల కిషోర్ ,5 కోరి శివరాముడు , 6 మంగ చిన్నకురుమన్న ,7 మొగిలి రఘు,8 కంకలి నాగమ్మ ,9 కంకలి నాగలక్ష్మి(మమత) గారు ఎన్నికయ్యారు అందులోనుంచి అధ్యక్షులు గా మొగిలి రఘు గారు ఉపాఅధ్యక్షులు గా జాడిల తిరుపతయ్య గారు కార్యదర్శి గా ఆగిరి శివ గారు కోశాధికారి గా కోతుల కిషోర్ గారిని ఎన్నుకోవడం జరిగింది.

# ఘనంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు



తొలి సమయం పెబ్బేరు జూలై 8
పెబ్బేరు మునిసిపాలిటీలో బుధవారం రోజు వైయస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి వేడుకలు స్థానిక సుభాష్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు పూలమాలవేసి కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ సుమిత్ర రెడ్డి ప్రమోదిని రెడ్డి విజయవర్ధన్ రెడ్డి దయాకర్ రెడ్డి కౌన్సిలర్లు మండల నాయకులు యువకులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# గిరిజనుల హక్కులను కాపాడడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది

**గిరిజన తెగల మధ్య విభేదాలు సృష్టించడం మానుకోవాలి**

**తెలంగాణ అభివృద్ధికి బీజేపీ ప్రభుత్వం అందించిన సేవలు మరువలేనివి**

**మాజీ ఎంపీ సీతారామ్ నాయక్**



తొలి సమయం మరిపెడ జూన్ 8 మహబూబాబాద్ జిల్లా
మరిపెడ మండల కేంద్రంలోని ఆర్ అండ్ బీ అతిథి గృహంలో మాజీ ఎంపీ సీతారామ్ నాయక్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం రాజకీయంగా ఆసక్తికరంగా సాగింది. ఈ సందర్భంగా ఆయన రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. తెలంగాణ రాష్ట్రంలో గిరిజనుల ఓట్లు కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ, అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు గిరిజనుల అభ్యున్నతిని విస్మరించి రాజకీయ ప్రయోజనాలకే పరిమితమవుతున్నాయని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలో గిరిజనుల ఓట్లతోనే ప్రభుత్వాలు ఏర్పడుతున్నాయని, కానీ అదే గిరిజనుల సమస్యలు, హక్కులు, అభివృద్ధి విషయానికి వస్తే పాలకులు నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తున్నారని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం గానీ, ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం గానీ గిరిజనుల సంక్షేమం కోసం చిత్తశుద్ధితో పనిచేయలేదని విమర్శించారు. గిరిజనుల రాజ్యాంగబద్ధమైన హక్కులను పరిరక్షించాల్సిన ప్రభుత్వాలే వాటిని కాలరాస్తున్నాయని ఆయన మండిపడ్డారు. గత ఐదు దశాబ్దాలుగా లంబాడీ గిరిజనులను చిన్నచూపు చూస్తూ రాజకీయ ప్రయోజనాల కోసం మాత్రమే ఉపయోగించుకున్నారని ఆరోపించారు. గిరిజనుల అభివృద్ధికి అవసరమైన విద్య, ఉపాధి, ఆరోగ్యం, భూమి హక్కులు, మౌలిక సదుపాయాలపై దృష్టి పెట్టకుండా కేవలం ఎన్నికల సమయంలో మాత్రమే వారిని గుర్తు చేసుకుంటున్నారని అన్నారు. ఈ అన్యాయాన్ని చూస్తూ స్థానిక ప్రజాప్రతినిధులు కూడా మౌనంగా ఉండటం బాధాకరమని పేర్కొన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కళ్లు తెరిచి గిరిజన తెగల మధ్య విభేదాలను రెచ్చగొట్టే రాజకీయాలకు స్వస్తి చెప్పాలని, అన్ని గిరిజన తెగలను సమాన దృష్టితో చూస్తూ వారి అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని డిమాండ్ చేశారు. గిరిజనుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తే ప్రజలే తగిన సమయంలో సరైన తీర్పు ఇస్తారని హెచ్చరించారు. గతంలో ప్రజా వ్యతిరేక విధానాల కారణంగా బీఆర్ఎస్ పార్టీకి ఎదురైన పరిస్థితులే కాంగ్రెస్ ప్రభుత్వానికీ ఎదురవుతాయని ఆయన వ్యాఖ్యానించారు. తెలంగాణ ప్రజలు మార్పును కోరుకుంటున్నారని, రాబోయే రోజుల్లో రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని, గిరిజనులు సహా అన్ని వర్గాల ప్రజలు బీజేపీకి మద్దతు ఇస్తారని మాజీ ఎంపీ సీతారామ్ నాయక్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈసమావేశంలో భూక్యా సుధాకర్ నాయక్ జిల్లా కౌన్సిల్ మెంబర్ , భూక్యా శంకర్ నాయక్ జిల్లా నాయకులు ,గంగాధర్ కట్టోజు మరిపెడ మండల ప్రెసిడెంట్ ,భూక్యా మంగమ్మ లింగం నాయక్ టౌన్ అధ్యక్షురాలు, భూక్యా కాంతమ్మజిల్లా నాయకురాలు , బోడ రమేష్ నాయక్ మండల నాయకులు, జరుపుల సురేష్ ,బానోతు సాయికుమార్, రేఖా అశోక్, బొమ్మనపల్లి నాగరాజు, పులి శ్రీనివాస్ ,బానోతు వీరన్న,రాసాల కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి అర్హుడికి ఓటు హక్కు ప్రతి ఓటుకు రక్షణ: కొత్తూరులో బీఆర్ఎస్ ఎన్యుమరేషన్ కార్యక్రమం



**తొలి సమయం ఇల్లందు;జూలై, 08:**
ప్రతి అర్హుడికి ఓటు హక్కు ప్రతి ఓటుకు రక్షణ అనే లక్ష్యంతో బీఆర్ఎస్ పార్టీ చేపట్టిన కార్యక్రమంలో భాగంగా ఇల్లందు మండలం సుదిమల్ల గ్రామపంచాయతీ పరిధిలోని కొత్తూరు గ్రామంలో ఓటరు నమోదు, ఎన్యుమరేషన్ కార్యక్రమం నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే, ఇల్లందు నియోజకవర్గ ఇన్‌చార్జి హరిప్రియ నాయక్ పిలుపు మేరకు గ్రామ బీఆర్ఎస్ సర్పంచ్ కుంజా సుకనయ్య, బీఎల్ఏ ఏజెంట్లతో కలిసి గ్రామ ప్రజలకు ఓటరు నమోదు, ఓటరు జాబితా సవరణల ప్రాముఖ్యతను వివరించి ఎన్యుమరేషన్ ప్రక్రియను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి అజహర్, ఉప సర్పంచ్ ఊకే లక్ష్మీనారాయణ, వార్డు సభ్యులు సువర్ణపాక రమేష్ , వజ్జా లక్ష్మీ నర్సు ,బీఎల్ఏ లక్ష్మీనారాయణ, గ్రామంలోని ఓటర్లు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి అధికారుల దీక్షకు బీఆర్ఎస్ సంఘీభావం



**తొలి సమయం, ఇల్లందు;జూలై, 08:**
ఇల్లందు, సింగరేణి అధికారులకు పెండింగ్‌లో ఉన్న పీఆర్పీ, పే అక్రిడేషన్ బకాయిలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి బానోత్ హరిప్రియ నాయక్ డిమాండ్ చేశారు. సీఎంఓఏఐ ఆధ్వర్యంలో సింగరేణి అధికారుల నిరాహార దీక్ష 11వ రోజుకు చేరుకున్న సందర్భంగా ఆమె బీఆర్ఎస్ నాయకులతో కలిసి దీక్షా శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, అధికారులే నిరాహార దీక్షలు చేయాల్సిన పరిస్థితి కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని విమర్శించారు. సింగరేణి అధికారులకు రావాల్సిన పీఆర్పీ, పే అక్రిడేషన్‌ను తక్షణమే విడుదల చేయాలని, లేకపోతే బీఆర్ఎస్ పార్టీ వారి తరఫున ఉద్యమానికి పూర్తి మద్దతు ఇస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు సిలివేరి సత్యనారాయణ, పీఏసీఎస్ చైర్మన్ లక్కినేని సురేందర్, దేవిలాల్, తోట లలిత శారద, నెమలి ధనలక్ష్మి, నారాయణమ్మ, పాలు కిరణ్, సత్తాల హరికృష్ణ, ఎస్కే చాంద్ పాషా, మీర్జా బేగ్, నెమలి నిఖిల్, నీలం రాజశేఖర్, గుదిబండ్ల శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన డీఎఫ్‌వో భూక్య లావణ్యకు కాంగ్రెస్ నాయకుల మర్యాదపూర్వక భేటీ




**తొలి సమయం మహబూబాబాద్ 08 జూలై 2026**
మహబూబాబాద్ జిల్లాకు బదిలీపై వచ్చి నూతనంగా జిల్లా అటవీశాఖ అధికారి (డీఎఫ్‌వో)గా బాధ్యతలు స్వీకరించిన భూక్య లావణ్యను కొత్తగూడ, గంగారం మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కొత్తగూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వజ్జ సారయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గంగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ రూఫ్ సింగ్, తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు వజ్జ సురేందర్, కొడిశెలమిట్ట సర్పంచ్ లక్ష్మణరావు, కొత్తగూడ మాజీ వైస్ ఎంపీపీ కాడబోయిన జంపయ్య యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల యువజన మాజీ అధ్యక్షుడు బోయినేని ప్రశాంత్ రెడ్డి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ భూక్య రాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన డీఎఫ్‌వో భూక్య లావణ్యకు నాయకులు శుభాకాంక్షలు తెలియజేస్తూ, జిల్లా అటవీ సంరక్షణ, అభివృద్ధి కార్యక్రమాల్లో ఆమె సమర్థవంతంగా పనిచేయాలని ఆకాంక్షించారు.

## లంబాడీల ఆచార సంప్రదాయాలతో ఘనంగా సీత్లా పండుగ వేడుకలు




**తొలి సమయం కొత్తగూడ, 08 జూలై 2026**
కొత్తగూడ మండలంలోని వివిధ తండాల్లో లంబాడీ ఆదివాసీలు సంప్రదాయబద్ధంగా సీత్లా పండుగను ఘనంగా నిర్వహించారు. ప్రకృతి అనుగ్రహంతో సమృద్ధిగా వర్షాలు కురవాలని, పంటలు సమృద్ధిగా పండాలని, పశుసంపద అభివృద్ధి చెందాలని కోరుకుంటూ ప్రతి ఏడాది పెద్ద పూసల కార్తె సందర్భంగా ఈ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. ఈ సందర్భంగా మహిళలు, పురుషులు సంప్రదాయ లంబాడీ వస్త్రధారణలో ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామదేవతలను ప్రార్థించారు. పశువులకు పూజలు చేసి, కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక నైవేద్యాలు సమర్పించారు. తండాల ప్రజలు ఒకచోట చేరి తమ ఆచారాలు, సంప్రదాయాలను పాటిస్తూ ఆనందోత్సాహాల మధ్య పండుగను జరుపుకున్నారు. ప్రకృతి, వ్యవసాయం, పశుసంపద సంక్షేమానికి ప్రతీకగా భావించే సీత్లా పండుగ లంబాడీల సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పడుతుందని పెద్దలు తెలిపారు. ఈ వేడుకల్లో చిన్నారులు, యువత, మహిళలు, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సీతారాంపురం ఉన్నత పాఠశాలలో ప్రీ-ప్రైమరీ తరగతి గదుల ప్రారంభోత్సవం

### చిన్నారులకు నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యం
### డోర్నకల్ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రాంచంద్రు నాయక్







**తొలి సమయం మరిపెడ జూలై 8**
మహబూబాబాద్ జిల్లా మరిపెడ పట్టణంలోని సీతారాంపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రీ-ప్రైమరీ తరగతి గదులను డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రాంచంద్రు నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, తరగతి గదులను పరిశీలించారు. చిన్నారులతో ముచ్చటిస్తూ వారికి అందుబాటులో కల్పించిన విద్యా సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రాంచంద్రు నాయక్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లోనే ప్రైవేట్ విద్యాసంస్థలకు దీటుగా విద్యా వాతావరణాన్ని కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. చిన్నారులకు ప్రాథమిక దశ నుంచే నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో ప్రీ-ప్రైమరీ తరగతులను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల్లో అభ్యాస నైపుణ్యాలు, సృజనాత్మకత, క్రమశిక్షణ పెంపొందించేలా ఆధునిక బోధనా విధానాలను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. పిల్లల భవిష్యత్తుకు బలమైన పునాది ప్రీ-ప్రైమరీ విద్యేనని, అందుకే ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తోందన్నారు. పాఠశాలల్లో మెరుగైన తరగతి గదులు, ఫర్నిచర్, పరిశుభ్రమైన వాతావరణం, తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్లు వంటి అన్ని సౌకర్యాలను దశలవారీగా కల్పిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మరిపెడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రఘువీరారెడ్డ , మరిపెడ మున్సిపల్ చైర్ పర్సన్ విసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి, మండల విద్యాశాఖాధికారి అనితా దేవి, కేసముద్రం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐలమల్లు, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ కాలం సునీత రవీందర్ రెడ్డి, కౌన్సిలర్లు మెరుగు రాము, జాటోతు సురేష్, పానుగోతు రాములు, నీలా లచ్చిరామ్, కాంతమ్మ కరణ్ సింగ్, తిరుపతి, గంట్ల గౌతమ్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అర్జున్, జిల్లా మైనార్టీ నాయకుడు అప్సర్, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు తాజోద్దీన్, వెంకట సాయి, యాకుబ్ పాషా, అనంతగిరి శ్రీను, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ వైఎస్సార్ 77వ జయంతి వేడుకలు



**తొలి సమయం కామేపల్లి; జులై, 08:**
కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుజ్జర్లపూడి రాంబాబు, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి మహేందర్, తోటకూరి శివయ్య తదితరులు డాక్టర్ వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేస్తూ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి అందించిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న సమయంలో సుదీర్ఘ పాదయాత్ర చేపట్టి పార్టీని తిరిగి అధికారంలోకి తీసుకువచ్చిన మహానేతగా ఆయన నిలిచారని కొనియాడారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం పేదల సంక్షేమానికి పెద్దపీట వేసి ఇందిరమ్మ గృహాలు, రేషన్ కార్డులు, రూపాయి కిలో బియ్యం, రైతులకు ఉచిత విద్యుత్, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్య, విద్యా సంక్షేమ పథకాలను అమలు చేశారని తెలిపారు. అలాగే జలయజ్ఞం ద్వారా అనేక సాగునీటి ప్రాజెక్టులను నిర్మించి రైతులకు సాగునీరు అందించిన నాయకుడిగా వైఎస్సార్ పేరు చిరస్థాయిగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ధరావత్ అనురాధ, ఉప సర్పంచ్ మేకల మల్లికార్జునరావు, ఇల్లందు మార్కెట్ కమిటీ డైరెక్టర్ గబ్రు నాయక్, కొమ్మినేని పుల్లయ్య, ఓబీసీ సెల్ జిల్లా సభ్యులు చల్లా మల్లయ్య, ధరావత్ లాలు, పాటిబండ్ల ప్రసాద్, బాదావత్ నాగరాజు, రాయల లక్ష్మయ్య, దొడ్డిగర్ల సుందరం, కాట్రాల వీరబాబు, పుచ్చకాయల అప్పారావు, రుద్ర హనుమంతరావు, బొడ్డు లక్ష్మీనారాయణ, భుక్య సుమన్, ఉప్పుగండ్ల భద్రరావు, జక్కంపూడి వెంకటేశ్వర్లు, శీలం పుల్లయ్య, సత్తి వీరబాబు, సాధన కోటయ్య, రేగళ్ల శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## గార్లలో బీఆర్ఎస్ బీఎల్ఏలతో హరిప్రియ నాయక్ సమావేశం





**తొలి సమయం, గార్ల; జూలై, 08;**
ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ () కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ బూత్ లెవల్ ఏజెంట్లు (లు) చురుకుగా పనిచేయాలని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి బానోత్ హరిప్రియ నాయక్ పిలుపునిచ్చారు. గార్ల మండలంలోని 31 పోలింగ్ బూత్‌లకు నియమితులైన బీఎల్ఏలతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించడం, ప్రతి ఓటును పరిరక్షించడం లక్ష్యంగా పని చేయాలని, ఓటరు జాబితా సవరణలు, కొత్త ఓటర్ల నమోదు, మహిళల ఓట్ల విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. బీఎల్ఓలతో సమన్వయంగా వ్యవహరిస్తూ ఏ అర్హుడూ ఓటు హక్కును కోల్పోకుండా బాధ్యతాయుతంగా పనిచేయాలని కోరారు. ఈ సమావేశంలో పీఏసీఎస్ చైర్మన్ లక్కినేని సురేందర్, మండల బీఆర్ఎస్ నాయకులు, బూత్ లెవల్ ఏజెంట్లు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో ఆశా వర్కర్ మృతి

### ఈక లక్ష్మి మృతితో విషాదంలో బొత్తవానిగూడెం




**తొలి సమయం కొత్తగూడ 08 జూలై 2026**
కొత్తగూడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం () పరిధిలోని బొత్తవానిగూడెం గ్రామానికి చెందిన ఆశా వర్కర్ ఈక లక్ష్మి అనారోగ్యంతో మృతి చెందారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె చికిత్స పొందుతూ మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈక లక్ష్మి ఆశా వర్కర్‌గా గ్రామ ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తూ, గర్భిణులు, బాలింతలు, చిన్నారుల సంక్షేమం కోసం విశేషంగా సేవలందించారు. ఆమె ఆకస్మిక మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఆమె మృతికి వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## గ్రామాల సమగ్ర అభివృద్ధికి సర్పంచులు- గ్రామ కార్యదర్శిలు సమన్వయంతో పని చేయాలి

### - రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క




**తొలి సమయం మహబూబాబాద్ జూలై 8**
గ్రామ పంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక శిక్షణ కార్యక్రమం బుధవారం ఆర్.సి కన్వెన్షన్ హాలులో జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క హాజరయ్యారు. మంత్రితో పాటు ఎంపీ పోరిక బలరాం నాయక్, ఎమ్మెల్యేలు ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు, ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్, ఉన్నతాధికారులుగా పంచాయతీరాజ్ కమిషనర్ దివ్య దేవరాజన్, తదితరులు పాల్గొన్నారు, భాగస్వామ్యమయ్యారు. జిల్లాలోని (482) సర్పంచులు,(405) పంచాయతీ కార్యదర్శులకు గ్రామాల సమగ్ర అభివృద్ధి, పంచాయతీరాజ్ చట్టం, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పథకాల అమలు తీసుకోవలసిన చర్యలు పై దివ్య దేవరాజన్, కలెక్టర్ స్నేహ శబరిష్, తదితరులు అవగాహన కల్పించారు, ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామాల సమగ్ర అభివృద్ధికి ఐదు శాఖల ద్వారా కమిటీని వేసుకొని ముందుకు సాగుతున్నామని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాల అమలు నిధులు తదితర అంశాలపై రాష్ట్రవ్యాప్తంగా జులై 8,9,10 మూడు రోజులు మండల స్థాయి, డివిజనల్ స్థాయిలలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, పంచాయతీరాజ్ కమిషనర్ తాను స్వయంగా క్షేత్రస్థాయిలో తిరుగుతూ మహిళ సంఘాల ఆర్థిక అభివృద్ధికి గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని, సర్పంచుల ఐదు సంవత్సరాల కాలం పదవిలో ఉంటారని కచ్చితంగా శిక్షణ అవసరమన్నారు, గ్రామాల పటిష్ట అభివృద్ధికి కృషి చేస్తున్నామని గ్రామాల బాగుపడితే జిల్లా, రాష్ట్ర, దేశాలు బాగుపడుతుందని, తద్వారా ప్రతి ఒక్కరూ బాగుంటారని తెలిపారు, కొత్తగా విబిజి రామ్ చట్టం రావడం ద్వారా రాష్ట్రంపై భారం పడుతుందని, కొత్త చట్టం పరిధిలో ఏ ఏ పనులు వస్తాయో తెలుసుకొని అవగాహన సర్పంచులకు ఉండాలన్నారు, మొన్న 15వ ఆర్థిక సంఘం నిధులు గ్రామపంచాయతీలలో జమ అయినాయని, వీధి కుక్కల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు, గ్రామస్థాయిలో పనిచేస్తున్న సిబ్బంది ఒక ప్రణాళిక ప్రకారం, త్రాగునీరు, పారిశుద్ధ్యం, సీసీ రోడ్లు, విద్యుత్, స్కూల్ పనులు, ఉపాధి హామీ పనులు పనులు, అంతర్గత అభివృద్ధి పనులు తదితర అంశాలపై డాష్ బోర్డు పై నమోదు చేసుకొని ఉండాలని ప్రతిరోజు వారి పనులు కేటాయింపులు పూర్తి, పెండింగ్, వివరాలను వెంట వెంటనే తమకు నివేదికలు పంపాలని సూచించారు, కొత్త చట్టం ప్రకారం పని దినాలను తగ్గించడం జరిగిందని అందుకు అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు, , మంత్రిగారు ప్రత్యేక శ్రద్ధతో నిర్వహిస్తున్న జలసిరి కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి ఇంకుడు గుంత, ప్రతి పొలం కు పంట కుంట, ప్రతి ఊరికి ఊట కుంట, కచ్చితంగా నిర్మించుకోవాలని కోరారు ఇట్టి పనుల ద్వారా ఉపాధి హామీలు లక్ష్యం మేరకు పని దినాలు చేరుకోవడం జరుగుతుందని అన్నారు, ప్రస్తుతం ఉన్న గ్రామ కార్యదర్శిలు ఉన్నత విద్యావంతులు అని వారు ఒకసారి మనసుపెట్టి పనిచేస్తే ప్రతి గ్రామంలో లక్ష్యానికి అనుగుణంగా పని దినాలను కల్పించడం జరుగుతుందని ,గ్రామస్థాయిలో అభివృద్ధి వేగంగా జరుగుతుందని సూచించారు, మహబూబాబాద్ జిల్లాలో ఎవరైనా ఓపెన్ వెల్స్, బోరుబావిలు కావాలని కోరితే, స్థానిక పరిస్థితులను బట్టి అట్టి బోరు బావులు ఓపెన్ వెల్స్ మంజూరు చేయొచ్చు అని, బోర్ వెల్స్ రీఛార్జ్ విధానం ద్వారా పనులు ప్రారంభించాలన్నారు, తెలంగాణ జలసిరి కార్యక్రమానికి అందరూ సిద్ధంగా ఉండాలని, క్షేత్రస్థాయిలో కోరిన ప్రతి ఒక్కరికి అధిక పని దినాలు కల్పించాలని అందువలన కేంద్రం నుండి నిధులు సమీకరించే బాధ్యత మేము తీసుకుంటామని సర్పంచులకు, గ్రామ కార్యదర్శిలకు పిలుపునిచ్చారు, జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ మాట్లాడుతూ జిల్లాలో బాల్యవివాహాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు, గ్రామపంచాయతీ సమగ్ర అభివృద్ధికి కొత్తగా ఎన్నికైన సర్పంచ్లకు ఇప్పటివరకు ఇలాంటి శిక్షణ తరగతులు నిర్వహించబడలేదు అన్నారు, ప్రస్తుతం ఈ శిక్షణ ద్వారా సర్పంచుల పదవీకాలం ఐదు సంవత్సరాలు ఉంటాయని ఈ కాలంలో ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రణాళిక ప్రకారం ముందుకు పోవాలని తెలిపారు, రాష్ట్రంలోని మహిళా ఆర్థిక అభివృద్ధి కోసం వడ్డీ లేని రుణాలే కాకుండా, ఆర్థికంగా అభివృద్ధి చెందడం కోసం సొంత ఆదాయ వనరులు, ఇత



రులకు పని కల్పించడం కోసం, సోలార్ ప్లాంట్స్, ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ పంపులు, కల్పించడం జరిగిందని ఇదేవిధంగా గ్రామపంచాయతీలు కూడా సొంత ఆదాయ వనరులపై దృష్టి పెట్టాలని, ప్రభుత్వానికి జిల్లా యంత్రాంగానికి ప్రతి ఒక్కరికి సర్పంచ్ అనే వారు చాలా ముఖ్యమైన వ్యక్తి అని గుర్తుకు చేశారు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇతర పథకాలను అమలుపరచాలన్న ముందుగా సంప్రదించాల్సిన వ్యక్తి సర్పంచ్ అనే అన్నారు, ముఖ్యమంత్రి గారు ప్రత్యేకంగా చొరవ తీసుకొని తెలంగాణ రైజింగ్ ద్వారా గొప్ప లక్ష్యాన్ని ముందుకు తీసుకు వెళ్తున్నారని, గ్రామ జిల్లా రాష్ట్ర అభివృద్ధికి మీ వంతు సహాయాన్ని అందిస్తూ ముందుకు సాగాలని కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్ డిప్యూటీ కమిషనర్ జాన్ వెస్లీ, ఇన్చార్జి అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు హౌసింగ్ పీడీ పురుషోత్తం, డి ఆర్ డి ఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, జిల్లా పంచాయతీ అధికారి హరి ప్రసాద్, అన్ని విభాగాల అధికారులు. తదితరులు పాల్గొన్నారు.